# కిరణ్మయి



-కోలా మోహనరావు

# మిగిలిన పాట

## గుంటూరు శేషేంద్ర శర్మ

పచ్చటి ఆకుల్లో బసచేసిన ఆ పక్షి
 పాడుతూనే ఉంది బాధల గాయాలు కెలుకుతూ
రంగు రంగుల రెక్కలు ఖైదు చేసిన దాని ఆత్మ
రాగాలగుండా కారిపోతూ ఉంది స్వరాలొలుకుతూ;
పాడి పాడి శరీరం నించి తప్పించుకుని పోయే మధుర జీవి
దానికేం తెలుసు నా బంధాల సందర్భాలు?
ఎన్ని వసంతాలకో నా గుండె ముక్కలు ముక్కలు చేసి
అర్పించాను — జీవితం చేతిలో అలిసిపోయి నేను ఒక
సీతాకోక చిలుక తోడుగా ప్రయాణం చేస్తున్నాను;
ఏదో ఒక చైత్రం వచ్చి నన్నూ ఒక పువ్వు చేసి తన రథ
చక్రానికి కట్టి ఈడ్చుకుని పోతే ఎంత బాగుండును, లేదా
ఈ పువ్వుల అగ్నుల్లో దూకి నేను
అంతమయిపోతే ఎంత బాగుండును!
ఈ రంగుల దండయాత్రల్లో ఈ స్వరాల గాలివానల్లో
ఈ శిథిలమైన ఋతువుల అస్థిపంజరాల్లో
పడువలేకపోతున్నాను —
చివరకి నా సీతాకోకచిలుకని పూల తీగెల్లో
పూడ్చిపెట్టి, వసంతానికి స్వస్తి చెపుతున్నాను ... ...
ఓ పక్షీ! నీ మిగిలిన పాట
మరో ప్రపంచంలో వింటాను, క్షమించు — ★

ఆమె క్షణం తటపటాయించి, గ్లాసు వంక పరీక్షగా చూసింది.

"ఫర్వాలేదు, తీసుకోండి. ఇది మీకు ఎంతయినా అవసరం. కష్టాలు ఎవరి కయినా వస్తాయి. కమాన్, టేక్ ఇట్" అన్నాడు రాజారావు.

ఆమె అతని వంక కృతజ్ఞతతో చూసి, కాఫీ గ్లాసు అందుకుంది. కాఫీ గ్లాసు వేడి ఆమె అరచేతిని వెచ్చ పరిచింది. ఆమె కాఫీ చిన్న, చిన్న గుటకలతో త్రాగ నారంభించింది. మెల్లగా ఆమె ముఖంలో రంగు తిరిగి వచ్చింది.

టి. సి. రసీదు వ్రాసి రాజారావు కిచ్చాడు. రాజారావు అతనికి డబ్బు ఇచ్చాడు. టి. సి. వెళ్ళి ఎదురుగా బెర్తు మీద కూర్చుని బయట శూన్యంలోకి చూస్తూ ఉండిపోయాడు.

సాటి ప్రయాణికులు రాజారావువంక ఆశ్చర్యంగా చూస్తూ కూర్చున్నారు. వాళ్ళు చెయ్యలేనిది రాజారావు చేశాడని ఇసుమంత అసూయ లేకపోలేదు.

రాజారావు ఆమె ముఖం పరీక్షగా చూశాడు. అప్పుడు అతని కళ్ళలో వెలుగు ప్రకాశించింది.

"మీరు శారదకు బంధువులా?" అని ప్రశ్నించాడు.

ఆమె ఆశ్చర్యంగా చూసి తరవాత తల అడ్డంగా ఊపింది.

"మీరు బెజవాడ వెళుతున్నారు. అక్కడ ఎవరింటికి వెళ్ళాలి?"

అందరు గుండెలు బిగపట్టి ఆమె సమాధానం కోసం ఎదురు చూశారు.

"బెజవాడ వెళ్ళాలని అనుకున్నాను. అది కూడా నా గమ్యం అని అనుకోను" అంది మెల్లిగా.

"బెజవాడలో ఎవర్ని కలవాలి?" రాజారావు తిరిగి ప్రశ్న వేశాడు.

ఆమె క్షణం ఆలోచించి, "రాఘవ రావుగారిని కలవాలి" అంది.

"రైసు మిల్లు రాఘవరావు గారా? వారు మీకు తెలుసా?" అని రాజారావు ఆశ్చర్యంగా అడిగాడు.

"అవును. ఆయన మా నాన్నగారు" అంది ఆమె.

రాజారావు ఆమె వంక విభ్రాంతితో చూశాడు. తర్వాత సంబాళించుకొని, "మరి ఆయన కూతురు శారద తెలియదా?" అని అడిగాడు.

ఆమె నిర్విణ్ణురాలై పోయింది. కండ్లలో నీరు తిరిగింది. ఆమె కన్నీరు మరుగు పరుచుకోవటానికి తల తిప్పుకుంది. తర్వాత మెల్లిగా—"అది పెద్ద కథ" అంది.

"సావకాశంగా మాట్లాడుకుందాం లెండి. మిమ్మల్ని రాఘవరావుగారి ఇంటికి తీసుకువెళ్ళే బాధ్యత నాది" అన్నాడు రాజారావు.

ఏదో మిస్టరీ వినబోతున్నామని ఆశించిన అందరు, రాజారావుని మనస్సులో దూషించుకున్నారు.

ఆమెను డిటెయిల్స్ అడిగే ధైర్యం ఎవరికీ లేదు.

"మీ పేరు?" రాజారావు మెల్లగా అడిగాడు.

"కిరణ్మయి" అంది మెల్లిగా.

రాజారావు ఎటాచి కేస్ లోంచి టవల్, దువ్వెన తీసి, "మీ తల బాగా తడిసిపోయింది. వెళ్ళి ఆరబెట్టుకోండి. రాఘవరావుగారు నాకు చాలా ఆప్తులు. మీరేం సంకోచించ వద్దు" అన్నాడు.

ఆమె సంశయంతో చూసి తర్వాత టవల్, దువ్వెన తీసుకొని లేవెటరీలోకి వెళ్ళింది.

"మీకు కోపం రాకపోతే ఒక్క విషయం అడుగుతాను. రాఘవరావుగారు మీకు నిజంగా తెలుసా?" అని అడిగారు లాయరు శేషగిరిరావు.

రాజారావు లాయరుగారి వంక తీవ్రంగా చూశాడు. తర్వాత శుష్కంగా నవ్వి, "ఈ సమాజంలో మానవత్వం మటుమాయమై పోయింది. విద్య చిత్త శుద్ధి చేస్తుంది అనటం చాలా బుద్ధి తక్కువ. ఇంతకీ మీ ప్రశ్న కాస్త విపులీకరించండి. నేను లాయర్నికాదు" అన్నాడు.

లాయరు శేషగిరిరావు ముక్కు పుటాలు ఎగరవేసి, "కుర్రవాడిని, సభ్యత లేకుండా మాట్లాడటం మంచిదికాదు. ఇంతకూ మీరు అనేది ఏమిటి? నీవు సంస్కారం కలవాడివి, నేను కుసంస్కారుణ్ణి అంటావు. అవునా?" అన్నాడు.

"అవునండి. అదే అన్నాను. రాఘవ రావుగారు నాకు తెలుసు అన్న తర్వాత నిజంగా తెలుసా అని చొప్పదంటు ప్రశ్న వెయ్యటం బాగా లేదు."

లాయరుగారు క్లయింట్ నాయుడు గారి వంక చూశారు.

నాయుడుగారు—"చూడు, నాయనా! చదువు, సంస్కారం నీ సొత్తు అయినట్టు మాట్లాడ్డం మంచిది కాదు. లాయరు శేషగిరిరావుగారి వంటి పేరు మోసిన క్రిమినల్ లాయరు ఈ నాలుగు జిల్లాల్లో లేరు. అటువంటి వారిని మన్నించటం పోగా అలా మాట్లాడటం బాగా లేదు" అన్నారు.

"అయితే, 'నిజంగా తెలుసా' అనే దానికి అర్థం ఏమిటి?"

"తెలియటం అనేది అనేక ప్రమాణాల్లో ఉంటుంది— ముఖపరిచయం, స్నేహం, సన్నిహిత స్నేహం—ఇలా అనేక రకా లుంటాయి."

"అయితే, సన్నిహిత స్నేహమేలెండి" అన్నాడు రాజారావు.

"అయితే, ఫరవాలేదు. నమ్మించి అన్యాయం చేస్తారేమోనని భయపడ్డాను" అన్నారు లాయర్ శేషగిరిరావు.

"అయితే, మీరు తీసుకు వెళ్ళండి" అన్నాడు రాజారావు వెక్కిరింపుగా.

"వాట్ నాన్‌సెన్స్!" అని చిరాకు పడ్డారు శేషగిరిరావు.

"చూశారా? మీలాంటి విజ్ఞులు ఒకళ్ళు చేస్తే అనుమానిస్తారు. స్వయంగా చెయ్యలేరు. అఫ్ కోర్స్! మీ ఉద్యోగ ధర్మం అలాంటిది."

లాయర్ శేషగిరిరావు ముఖం ఉగ్ర రూపం దాల్చింది. అంతలో కిరణ్మయి లేవెటరీ నుంచి వచ్చింది.

వాతావరణం గంభీర ముద్ర దాల్చింది.

"చాలా థాంక్సండి. టవల్ తడిగా ఉంది. ఎక్కడ పెట్టను?" అని అడిగింది కిరణ్మయి.

"ఇలా ఇవ్వండి. లోపల పెట్టేస్తాను. ఇంకో పది నిమిషాల్లో బెజవాడ వచ్చేస్తుంది" అని టవల్, దువ్వెన తీసుకుని ఎటాచి కేస్‌లో పడేశాడు.

కిరణ్మయి రాజారావు పక్కగా కూర్చుంది. ఆమె ముఖం తుఫాను తరవాత ప్రశాంతతలా కనుపించింది. అయినా, తుఫాను చేసిన బీభత్సం అక్కడక్కడ కనుపిస్తూనే ఉంది.

రైలు కృష్ణా బ్రిడ్జిమీద పరుగులు తీసింది. మలయమారుతం అందర్ని పులకితుల్ని చేసింది. ప్రయాణికులు సామాను సర్దుకో నారంభించారు.

కిరణ్మయి మిరుమిట్లు గొలిపే దీపాల్ని చూస్తూ ఉండిపోయింది.

పది నిమిషాల్లో రైలు బెజవాడ ప్లాట్‌ఫారమ్‌మీద నిలిచింది. జనం చిందర వందరగా గమ్యం లేని వాళ్ళలా పరుగెడుతున్నారు. రాజారావు తన ఎటాచి కేస్ చేతిలో పుచ్చుకుని కిరణ్మయితో "పదండి" అన్నాడు.

కిరణ్మయి ఆలోచనల నుండి తేరుకొని అయోమయంగా లేచి, గంభీరంగా బయటకు నడిచింది.

సాటి ప్రయాణికులు ఇద్దర్ని కను చూపు మేరకు మౌనంగా చూస్తూ ఉండిపోయారు. వాళ్ళ వాళ్ళ బుద్ధి చాపల్యం మేరకు వాళ్ళలో ఆలోచనలు ముసురుకుపోయాయి.

కిరణ్మయి టికెట్ ఇచ్చి బయటకు నడిచాక— "నేను మీకు చాలా ఋణపడి ఉన్నాను. ఈ విశాల ప్రపంచంలో ఎవరూ లేరని, నరకకూపంలో పెనుగులాడుతున్నా ననుకునే సమయానికి మీరు ఆపద్బాంధ

వుడిలా కలిశారు. మీ ఋణం తీర్చుకో లేను. నాకు సెలవు ఇప్పించండి'' అని చేతులు జోడించింది.

రాజారావు ఆమె ముఖంలోకి పరీక్షగా చూశాడు. నిర్మలంగా వెలిగిపోతున్న ఆమె ముఖాన్ని పదేపదే చూడాలనిపించింది.

''చూడండి, నేను మిమ్మల్ని రాఘవరావుగారి దగ్గరకు తీసుకు వెళతాను అని హామీ ఇచ్చాను. మీరు ఇంతలో మనస్సు మార్చుకున్నారని అనుకోలేదు.''

''నిజమేనండి. కొందర్ని భగవంతుడు నిష్ఫల జీవితం గడపమని శపించి పంపిస్తాడు. ఆ శాపం ఎప్పుడూ వెనువెంట తిరుగుతూనే ఉంటుంది. రాఘవరావుగారి దగ్గరకు నేను బాహాటంగా వెళ్ళలేను. పరిస్థితులు అటువంటివి'' అన్నది గద్గద స్వరంతో.

ఆమె కళ్ళలో నీళ్ళు లీలగా కనుపించాయి.

''ఉపాదానం విచక్షణా జ్ఞానం నాకు లేకపోలేదు. ఈ రాత్రి ఎలాగూ మీరు ఎక్కడకూ వెళ్ళలేరు. మిమ్మల్ని ఒంటరిగా వదిలేసి వెళ్ళాక నాకు కంటికి నిద్ర రాదు. రండి, మా ఇంటికి తీసుకు వెళతాను. మీకేమీ భయం లేదు.''

''క్షమించండి'' అంది కిరణ్మయి.

రాజారావు ముందుకు రెండడుగులు వేసి ఆమె చెయ్యి పుచ్చుకుని బయటకు దారి తీశాడు. కిరణ్మయి అచేతనంగా అడుగులు వేసుకుంటూ అతని వెంట నడిచింది.

రాజారావు రిక్షా పిలిచి, కిరణ్మయిని ఎక్కమని సైగ చేశాడు. ఆమె ఎక్కిన తరవాత తనుకూడా ఆమె పక్కగా కూర్చున్నాడు. ఇద్దరి శరీరాలు మృదువుగా తాకాయి. రాజారావు ఏదో తీయటి అనుభూతి పొందాడు. కిరణ్మయి మెల్లగా పక్కకు జరిగి ముఖం తిప్పుకుంది. రిక్షా వాయువేగంలో పరుగులు తీసింది. పది నిమిషాలలో రిక్షా చిన్న మేడ ముందు ఆగింది. రిక్షాను చూడగానే లోపల నుండి అప్పన్న పరుగెత్తు కొచ్చాడు. రిక్షాలో ఉన్న కిరణ్మయిని చూడగానే కొయ్యబారి పోయాడు.

''ఏం, అలా చూస్తున్నావు? మా బంధువుల అమ్మాయి'' అని కిందికి దిగాడు రాజారావు.

కిరణ్మయి సంశయిస్తూ రిక్షా దిగి రాజారావుని అనుసరించింది. కిరణ్మయి ఇల్లు పరీక్షగా చూసింది. ఇల్లు చక్కగా తీర్చి దిద్ది ఉంది. ఇంట్లో ఇంకెవరూ ఉన్నట్లు కనుపించ లేదు. కిరణ్మయి రాజారావు వంక చూసింది.

''మీరు ఊహిస్తున్న దేమిటో నాకు తెలుసు. నేను ఒంటరి వాణ్ణి. అప్పన్న కావలసిన పనులు చేస్తుంటాడు. ఇక్కడ మీకు ఏమీ లోటు రాదు'' అని అప్పన్న వైపు తిరిగి, ''అప్పన్నా! హోటల్ నుండి భోజనం తేవాలి'' అన్నాడు.

''అయిదు నిమిషాల్లో తెస్తాను, బాబయ్యా'' అని, అప్పన్న లోపలికి వెళ్ళి కారియర్ తీసుకుని బయటకు నడిచాడు.

రాజారావు కిరణ్మయిని కూర్చోమని సోఫా చూపించాడు. ఆమె మాట్లాడకుండా అందులో కూర్చుంది.

రాజారావు ఆమె పక్కగా సోఫాలో కూర్చుని సిగరెట్ వెలిగించి క్షణం ఆలోచించి, ''చూడండి, నేను నిజంగానే ధర్మాత్ముణ్ణి కాను. బహుశా నేనుకూడా అందరిలా బిహేవ్ చేసి ఉండేవాణ్ణి ఏమో? మిమ్మల్ని చూడగానే శారద గుర్తు వచ్చింది. నేను ఇక్కడ ఒక కంపెనీలో ఆఫీసరుగా పని చేస్తున్నాను. శారద రాఘవరావుగారి అమ్మాయి. వాళ్ళు కూడా ఈ వీధిలోనే ఉంటున్నారు— శారదను చూసినప్పుడల్లా నా మనస్సు ఉరకలు వేసేది. ఆమె అయస్కాంతంలా నన్ను ఆకట్టుకుంది. ఆమెను పెళ్ళి చేసుకోవాలని తహతహ లాడాను. అందు చేత మెల్లగా రాఘవరావుగారితో స్నేహం చేశాను. ఆయన భగవత్స్వరూపి. ఆయన ఈ యుగంలో పుట్టవలసిన వారు కారు. ఆయన విశాల దృక్పథం కనీసం పాతిక సంవత్సరాలు ప్రపంచానికి ముందు ఉంది. ఆయన్ని అందుకోవటం చాలా కష్టం. ఆయనకు అనుకోకుండా రెండు సంవత్సరాల క్రితం పక్షవాతం వచ్చింది. నోట మాట రాలేదు. కష్టం మీద వ్రాయగలరు. మంచం మీదనే కాలం గడుపుతున్నారు. ఎప్పుడూ ఏదో బాధ పడుతూ ఉంటారు. ఆయనకు శారద కాకుండా ఇంకో కొడుకుకూడా ఉన్నాడు. నేను శారదను పెళ్ళి చేసుకోవటానికి అందరు అంగీకరించారు కాని, అనుకోనిది జరిగిపోయింది. శారద మరిసో ప్రేమించింది. ఆరు నెలల క్రితం సివిల్



మారేజ్ చేసుకుని మద్రాసు వెళ్ళి పోయింది. ఇది నా కథ'' అన్నాడు, సిగరెట్ నుసి ఏష్ట్రేలో దులుపుతూ.

కిరణ్మయి విస్మయంతో చూసింది. తరవాత— ''దేవుడి లీల ఎవరికీ అర్థం కాదు. ఒక్కోసారి ఆలోచిస్తే ఈ ప్రపంచ జగన్నాటకంలో మనం చిన్న చిన్న పాత్రధారుల మనిపిస్తుంది. మాది తెనాలి. మా అమ్మగారు స్కూలు టీచరుగా పని చేస్తూ ఉండేవారు. నాకు ఊహ తెలిసిన దగ్గర నుండి ఆమెకు నేను తప్ప ఎవరూ లేరు. ప్రతి నెల, రెండు నెలలకు రాఘవరావుగారు వస్తూండేవారు. వచ్చినప్పుడల్లా నాకు ప్రెజెంట్స్ తెస్తూ ఉండేవారు. అమ్మకు డబ్బుకూడా ఇస్తుండే వారు. అమ్మ నన్ను పువ్వుల్లో పెట్టుకుని చూసేది. నన్ను బి. ఎ. వరకు చదివించింది. రాఘవరావుగారు నా తండ్రి అని చెప్పేది కాని, వాళ్ళిద్దరూ సన్నిహితంగా, అన్యోన్యంగా ఉండటం నేను ఎప్పుడూ చూడలేదు. ఆయన వచ్చినప్పుడల్లా గంట, రెండు గంటలు మాత్రమే ఉండేవారు. ఉన్నట్టుండి రెండు సంవత్సరాల నుండి ఆయన రావటం మానివేశారు. అమ్మ బేజారెత్తి పోయింది. నాకు త్వరగా పెళ్ళి చేసి బయటకు పంపించాలని అనుకున్నది కాని, అది సాధ్యమయ్యేటట్లు కనుపించలేదు. ఉన్నట్టుండి ఆమె హార్ట్ ఎటాక్ వచ్చి ఆరు నెలల క్రితం చనిపోయింది. అమ్మకు రావలసిన ప్రావిడెంట్‌ఫండూ అవీ ఇంతవరకురాలేదు. నేను ఒంటరిగా బాధలు భరించాను. కన్నీరు కార్చాను. ఉద్యోగ ప్రయత్నం చేశాను. కాని, ఏమీ దొరక లేదు. ఇంట్లో ఉన్నవి అన్నీ కరిగిపోయాయి. క్షుద్బాధ భరించలేక ఇలా బయలుదేరాను. బహుశా ఇప్పుడు రాఘవరావుగారి దగ్గరకు వెళ్ళినా లాభం లేదనుకుంటాను'' అంది నిర్లిప్తతతో.

రాజారావు గంభీరంగా లోపలికి వెళ్ళి ఫ్రిజ్‌లోంచి పళ్ళు తీసుకు వచ్చి ఆమె ముందు పెట్టాడు. ''మీరు భవిష్యత్తు గురించి బాధ పడకండి. అదంతా నాకు వదిలేయండి. అన్నీ సవ్యంగా జరిగి పోతాయి. ఈ పళ్ళు తీసుకోండి. నేను ఈ లోపల స్నానం చేసి వస్తాను'' అని లోపలికి వెళ్ళాడు.

కిరణ్మయి ద్రాక్షపళ్ళు తీసుకొంది. అయిదు నిమిషాల్లో అప్పన్న కారియర్ పట్టుకొచ్చాడు.

రాజారావు బట్టలు మార్చుకొని వచ్చాడు.

''మీరు ముఖం కడుక్కుని వస్తే భోజనం కానిచ్చేద్దాం. బాత్‌రూమ్‌లో టవల్ అవీ అన్నీ ఉన్నాయి. మీరు తరవాత స్నానం చేసి బట్టలు మార్చుకోండి. మీ కోసం పైజామా, కుర్తా ఆ గదిలో ఉంచాను. రేపు మీ బట్టల విషయం ఆలోచించేదాకా మీరు శ్రమ పడాలి'' అన్నాడు రాజారావు.

కిరణ్మయి బుగ్గలు కెంపులయ్యాయి. అన్ని విషయాలూ ముందుగానే ఆలోచిస్తున్న రాజారావుకి మనస్సులోనే జోహారు లర్పించుకుంది.

రాజారావు తరవాత ''అప్పన్నా! అమ్మగారికి గెస్ట్‌రూమ్‌లో పక్క వెయ్యి'' అని చెప్పాడు.

భోజనాల తరవాత కిరణ్మయి స్నానం చేసి, రాజారావు పైజామా, కుర్తా వేసుకుంది. ఆ బట్టల మలివెచ్చదనం ఆమెకు గిలిగింతలు పెట్టింది. అనాలోచితంగా నిలువుటద్దం ముందు తనని పరీక్షించుకుంది. ఆమెలో పరిణామానికి పెదవుల మీద దరహాసం వెలిగింది. అనుకోని సంఘటన జీవితంలో మలుపు నిచ్చింది. భవిష్యత్తు మీద భారం వేసి, విడిచిన బట్టలు ఉతుక్కోవటానికి బాత్‌రూమ్ వైపు నడిచింది.

మర్నాడు బ్రేక్‌ఫాస్ట్ తరవాత ''రాఘవ రావుగారింటికివెళదాం. తయారవ్వండి'' అన్నాడు రాజారావు.

''ఆయన్ని చూడవలసిన బాధ్యత ఎంతయినా ఉంది అనుకోండి. కాని, ఈ పరిస్థితుల్లో ఆయన్ని కలిసి బాధ పెట్టటం మంచిది కాదేమో? బహుశా నా కాళ్ళమీద నేను నిలబడ గలిగేవరకు ఆయనకు కనుపించడం మంచిది కాదేమో? నాకేదయినా ఉద్యోగం ఇప్పించండి. నేను మీ మేలు మరిచిపోను'' అంది కిరణ్మయి.

''ఆయన్ని ఇప్పుడు కలవటమే మంచిది. మీ గురించి బహుశా ఆయన చాలా బాధ పడుతూ ఉండవచ్చు. ఎవరికి చెప్పలేక తనలో తను కుమిలి పోతుండవచ్చు. ఉద్యోగం విషయం నాకు వదిలెయ్యండి. తయారవ్వండి.''

''తయారవ్వటం ఏమిటి? నేను రెడీ'' అంది కిరణ్మయి నవ్వుతూ.

రాజారావు ఆమె వంక విస్మయంతో చూసి, ''అయాం సారీ. మీకు కావలసిన కాస్మెటిక్స్ ఆ గదిలో ఉన్నాయి. వెళ్ళండి'' అన్నాడు.

కిరణ్మయి రాజారావు వంక కృతజ్ఞతతో చూసింది. ''మీరు చాలా మంచి వారు. శారద ఎంతో దురదృష్టవంతురాలనుకుంటాను'' అని లోపలికి వెళ్ళి, అయిదు నిమిషాల తరవాత వచ్చింది.

రాజారావు ఆమెవంక పరీక్షగా చూశాడు.

''ఏం, అలా చూస్తున్నారు?''

''మా ఇంటికి దారి తప్పి అప్సరస ఎలా వచ్చిందా అని క్షణం కంగారు పడ్డాను. సరే, పదండి'' అని బయటకు దారి తీశాడు.

కిరణ్మయి బుగ్గలు మందారాల్లా ప్రకాశించాయి. ఆమె అతన్ని మౌనంగా అనుసరించింది.

రాజారావు రాఘవరావుగారి కాలింగ్ బెల్ నొక్కాడు. తలుపు తీసిన సుజాత రాజారావుని, ఆ వెనక నించున్న కిరణ్మయిని చూసి విస్మయంతో నించుండి పోయింది.

''మమ్మల్ని లోపలికి రానివ్వరా ఏమిటి?'' అన్నాడు రాజారావు నవ్వుతూ.

సుజాత తేరుకుని, ''రండి, రండి'' అని దారి తప్పుకుంది కాని, దృష్టి మాత్రం కిరణ్మయి మీదనే ఉంది.

''ఈమె పేరు కిరణ్మయి. నేను మొదట శారద అనుకున్నాను. ఆమె రాఘవరావుగారిని కలుసుకోవాలని వచ్చింది'' అన్నాడు రాజారావు.

కిరణ్మయి నమస్కరించింది.

''ఆయనతో ఏం పని?'' సుజాత సంశయంతో అడిగింది.

''ఈమెది తెనాలి అట. రాఘవరావు గారు తండ్రి అంటుంది. నా కేమీ అర్థం కావటం లేదు. మీ కేమయినా తెలుసా?''

సుజాత భృకుటి ముడిచి, ''అసంభవం. అలా ఎప్పటికీ జరగదు. ఆయన అలాంటి వారు కారు. ఆయన జీవితంలో వేరే స్త్రీ ఉన్నదంటే నేను నమ్మను'' అంది కోపంగా.

''పోనీలెండి. ఆయనే చెపుతారుగా? ఈమెను ఆయన దగ్గరకు తీసుకు వెళ్ళండి.''

''వీల్లేదు. ఇటువంటి కపట నాటకాలు నేను నమ్మను. ఆయన్ని ఈ పరిస్థితిలో ఉద్రేక పరచటం మంచిది కాదు. వెళ్ళిపొమ్మనండి'' అంది సుజాత.

''క్షమించాలి. ఆమె ఎంతో మనస్తాపంతో వచ్చింది. వెతుక్కుంటూ వచ్చిన ఆమెను బాధ పెట్టటం మంచిది కాదు. ఆయన గుర్తు పట్టకపోతే ఏబెంగా లేదు'' అని కిరణ్మయితో—''నువ్వు ఆ గదిలోకి వెళ్ళు'' అన్నాడు రాజారావు.

సుజాత అవాక్కయి నిలుచుండి పోయింది.

రాఘవరావుగారి కళ్ళు కిరణ్మయిని చూడగానే జ్యోతుల్లా వెలిగాయి. ఆయన కండ్లలో కన్నీరు పొరలి వచ్చింది.

కిరణ్మయి ఆయన మీద వాలి పోయింది. రాఘవరావుగారు ఆమె తలను రెండు చేతులతో నిమురసాగారు.

ఈ దృశ్యం చూసిన సుజాత గుండెలు పిండినట్లయి, కళ్ళలో కన్నీరు సుడులు తిరిగి ప్రవహించింది. ''ఛీ! మగవాళ్ళు అందరు ఇంతే! జీవితం ధారపోసి, ప్రేమించి ఊడిగం చేసినా వాళ్ళ తత్త్వాలు అంతే. నేను భగవత్ స్వరూపుడని భావించి పూజించిన మనిషికూడా మామూలు మనిషి అని కలలోకూడా అనుకోలేదు. నా జీవితానికి మిగిలిన కర్మఫలితం ఇదా! ఈ ఇంటికి, నాకు ఋణం తీరిపోయింది'' అని గదిలోకి పారిపోయి మంచం మీద వాలిపోయింది.

రాఘవరావు అసహాయంగా చూశారు. సుజాతను వారించటానికి ప్రయత్నించారు కాని, మూగవోయిన నోరు పెగల లేదు. కళ్ళలో రెండు అశ్రు బిందువులు తొణికిసలాడాయి.

రాజారావు ముందుకు వెళ్ళి, ''రాఘవ రావుగారూ! ఇలా అడుగుతున్నందుకు ఏమీ అనుకోకండి. కిరణ్మయి మీ అమ్మాయా?'' అని అడిగాడు.

రాఘవరావుగారు బాధగా చూసి, అవునని తల ఊపారు. తరవాత మెల్లగా తలగడ కింద తాళాలు తీసి రాజారావు కిచ్చి ఐరన్ సేఫ్ తెరవమని చూపించారు. రాజారావు తెరిచాక అందులో సీల్డ్ కవరు తియ్యమని సంజ్ఞ చేశారు. రాజారావు అన్నిటికన్నా పైన ఉన్న కవరు తీశాడు. రాఘవరావు కవరు చించి, అందులో కాగితం చదవమన్నారు. రాజారావు కవరు చించి అందులో కాగితం ఆత్రంగా చదివి నిర్ఘాంతపోయాడు. తరవాత సంబాళించుకుని రాఘవరావు గారి దగ్గరకు వచ్చి, ''మీరు నిజంగా అమృత హృదయులు. కిరణ్మయి అదృష్టవంతురాలు. మీ ఔదార్యం, మనోవికాసం మా లాంటి వాళ్ళు అర్థం చేసుకో లేరు'' అని వినమ్రతతో నమస్కరించాడు.

రాఘవరావుగారు మాట్లాడలేదు. కండ్లు మూసుకుని ఆలోచిస్తున్నారు.

రాజారావు సుజాత గదిలోకి వెళ్ళాడు. సుజాత మంచం మీద పడి కుమిలి పోతూంది.

''మీరు అలా బాధపడటం మంచిది కాదు. రాఘవరావుగారు ఏ పని చేసినా మంచి పనే చేస్తారు. ఆయన దైవస్వరూపులు. అందరి జీవితాల్లో వెన్నెల కురిపించాలని ఆయన తపన. మీరు ఆయన్ని అపార్థం చేసుకున్నారు'' అన్నాడు రాజారావు.

సుజాత దిగ్గున లేచి, ''మీరు నా కేం చెప్పక్కర్లేదు. మీరు మా ఇంటి చుట్టూ తిరగటం ఆరంభించాక మా కష్టాలు ఆరంభం అయ్యాయి. శారద అలా అయిపోయింది. ఇప్పుడు ఏమీ తెలియనట్లు ఈ అమ్మాయిని తీసుకువచ్చి తమాషా చూస్తున్నారు. మీరు చేసింది చాలు. మా జీవితాలు ఇంకా దుర్భరం చెయ్యకండి. మీకు నమస్కరిస్తాను'' అని చేతులు జోడించింది.

# ఢిల్లీ లేఖ

## లేపాక్షి ప్రదర్శనం



ఢిల్లీలో అశోక హోటల్‌లో నవంబరు రెండు నుండి 12 వరకు జరిగిన ఆంధ్రప్రదేశ్ చేనేత వస్త్రాల, హస్త కళల ప్రదర్శన విభాగం పేరు 'లేపాక్షి'. ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ ఒక గంట సేపు అక్కడి వస్త్రాలు, వస్తువులు తిలకించారు. అంతేగాక తనకోసమై ప్రత్యేకంగా తయారుచేసిన రెండు కలంకారీ చీరలను తీసుకున్నారు.

శ్రీమతి ఇందిరా గాంధీ లేపాక్షి ప్రదర్శనలు సకుటుంబంగా సందర్శించడం విశేషం. ఇద్దరు కొడుకులు, కోడళ్ళు, మనమలు అంతా ఈ ప్రదర్శనకు విచ్చేశారు. మొదటి రోజున శ్రీమతి గాంధీ సకుటుంబంగా రావడం ఎంపోరియం ఛైర్మన్ శ్రీమతి రోడా మిస్త్రికి ఆశ్చర్యం కలిగించింది. సంతోషంగా ఎదురువెళ్ళి స్వాగతం చెబుతూ, "ఆప్ ఐసేయే చలే ఆయే?" (మీరు అలాగే వచ్చేశారే!) అని పలకరించారు. అందుకు ఇందిరా గాంధీ "క్యా ఫాన్‌ఫేర్‌కే సాత్ ఆనాథా?" (బలగంతో రావాలా?) అన్నారు నవ్వుతూ.

ప్రధాని మనమడు చిరంజీవి రాహుల్ ఆ రంగు రంగుల ప్రదర్శనలు గొప్పగా ఆనందించాడు. కనిపించిన ప్రతి వస్తువు చేతితో పట్టుకుని చూస్తూ, నాయనమ్మ కొంగు పట్టుకునే తిరిగాడు. మనమరాలు మాత్రం బుద్ధిగా అమ్మ సోనియా గాంధీ చేతుల్లో ఉండిపోయింది.

కేంద్ర మంత్రులు శ్రీ సి. సుబ్రహ్మణ్యం, శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ప్రదర్శనలకు హాజరైనారు.

మొగల్ రాజుల సింహాసనాలపై ఉండే మస్నద్ ప్రేక్షకులను గొప్పగా ఆకర్షించిందన్నారు శ్రీమతి రోడా మిస్త్రి. కరీంనగర్, నిర్మల్ కళాఖండాల పనితనం, చాందినీ వస్తువులు, నగిషీలు కాకతీయ ప్రభువుల కళాప్రియత్వానికి చిహ్నాలుగా మిగిలాయి. విశాఖపట్నం నుండి వచ్చిన దంతపు వస్తువులు, తాబేళ్ళ డొల్లలు; వరంగల్, ఏలూరు తివాచీలు, అన్ని ప్రాంతాల చేనేత బట్టలు ప్రదర్శనలో ఉన్నాయి.

మన ప్రాచీన పాన పాత్రలైన కూజా లంటే తన కెంతో ఇష్టమని శ్రీమతి ఇందిరా గాంధీ అన్నారు.

—ఆర్. మోహన్

---

రాజారావు ముఖం మలినమయి పోయింది. "మీకు నా మీద సదభిప్రాయం కలగకపోవటం నా దురదృష్టం. మీరు రాఘవరావుగారి విషయంలో తొందర పడుతున్నారు. కిరణ్మయి అంతా మీ పోలిక" అన్నాడు ... .

"...ంటే?" సుజాత ముఖం చిట్లించి అడిగింది.

"ఈ ఉత్తరం చదవండి" అని కాగితం ఆమెకు అందించాడు.

సుజాత సంశయంతో అందుకొని చదవ నారంభించింది.

"ప్రియమైన సుజాతా,

నిజంగా ఈ ఉత్తరం వ్రాయటం అనవసరం అనిపించినా, నాకు మొదటిసారి మైల్డ్ హార్ట్ ఎటాక్ వచ్చినప్పుడు వ్రాయటం మంచిదని అనిపించి వ్రాస్తున్నాను. యౌవనం అనేది పాలపొంగు లాంటిది. నామరులయినా, విజ్ఞులయినా ఒక్కోసారి ఆ పాలపొంగులో క్షణికోద్రేకాలకు లొంగి పోతారు. అందుకు పర్యవసానం అనుకోని సమస్యలు ఎదురవుతాయి. మనిద్దరి పెళ్ళి కాక ముందు నీవు అలాగే ప్రేమపాశంలో చిక్కుకుని తల్లి వయ్యావు. మీ ఇంటిల్లి పాది కంగారుపడి నిన్నుదూరంగా తీసుకువెళ్ళిరహస్యంగా ఒక మెటర్నిటీ హోమ్‌లో ఉంచారు. పుట్టిన పిల్లను అనాథాశ్రమంలో చేర్చి నిన్ను ఇంటికి తీసుకు వచ్చారు. ఆ తరవాత రెండు సంవత్సరాలకు మనిద్దరి పెళ్ళి అయింది. నీవు నిజంగా ప్రేమ స్వరూపిణివి. నీ సాన్నిధ్యంలో జీవితం హాయిగా సాగిపోయింది. మన పెళ్ళి అయిన రెండు సంవత్సరాలకు, అంటే మనకు ఇద్దరు పిల్లలు పుట్టాక నాకు నీ గురించి తెలిసింది. నేను మొదట విన్నదయినా, నాలోని మానవత నన్ను సుషుప్తి నుండి లేపింది. నీ మీద నాకు ఎటువంటి ద్వేషభావం కలగలేదు. ఇది నీతో బాహాటంగా చర్చించి, నీలో అట్టడుగున అప్పుడప్పుడు లేస్తున్న అగ్నిజ్వాలలు చల్లార్చాలనుకున్నాను. కాని, నీవు హర్షిస్తావో, లేదో అని ఊరకుండి పోయాను. నేను ఎంతో ఆలోచించాక ఒక నిర్ణయానికి వచ్చాను. ప్రతి మాతృ హృదయం బిడ్డ కోసం పరితపిస్తుంది. నీ మనస్సులో అజ్ఞాతంగా ఉండే గుండెకోత నేను ఊహించుకో గలిగాను. ఆ అమ్మాయిని కూడా నీ చేతుల్లో పెట్టి నీ కళ్ళలో ఆనందం చూడాలని అనుకున్నాను. అప్పుడు అనాథ ఆశ్రమంలో ఆరాకి చేస్తే ఆ అమ్మాయిని ఒక టీచరు దత్తత తీసుకుని తెనాలి వెళ్ళిపోయిందని తెలిసింది. ఆ టీచరుకి వెనక, ముందు ఎవరూ లేరు. ఆమె కిరణ్మయి ఆట పాటల్లో తన్మయత్వం పొందటం చూశాక ఆమెను అడగటానికి నా మనస్సు ఒప్పుకో లేదు. కిరణ్మయికి కావలసిన మాతృ ప్రేమ లభించటం చూశాక మనస్సు శాంతించింది. నేను వీలయినప్పుడల్లా కిరణ్మయిని చూసి వస్తుండేవాణ్ణి. కిరణ్మయి అడిగే అమాయకపు ప్రశ్నలకు తట్టుకోలేక ఆమె నేను కిరణ్మయి తండ్రినని చెప్పిందట. కిరణ్మయికి ఏ లోటూ లేకుండా చూడాలని నా మనోవేదన. నే నున్నంత కాలం ఫరవాలేదు. నా అనంతరం ఆ బాధ్యత నీవు వహించక తప్పదు. ఈవిషయం ఇంతవరకు మరుగున ఉంచటమే మంచిదనిపించింది. జరిగిన దానికి నీ మీద ద్వేషం లేదు. గతాన్ని మరిచిపోయి భావి జీవితానికి పునాది వెయ్యి. కిరణ్మయి నీ బిడ్డ. నీకు, కిరణ్మయికి మధ్య ఏ అడ్డుగోడలు లేవు. ఉన్నా, నువ్వు ఎదుర్కోగలవు. భగవంతుడు నీకు తోడు ఉంటాడు.

ఇట్లు...

నీ ప్రియమైన...

—రాఘవరావు." ★